# త్వరితగతిన పూర్తిచేయాలి

- డ్రైనేజీ పనుల పరిశీలనలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మే 28: అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్ ఎస్‌ఆర్టీ క్వార్టర్స్‌లో చేపడుతున్న డ్రైనేజీపై పైపులైన్ నిర్మాణ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ బుధవారం పరిశీలించారు. పనులు చేపడుతున్న తీరును ఆరా తీశారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో ప్రత్యేకంగా నాలా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రుతుపవనాలు మునుపటికంటే ముందుగానే రాష్ట్రానికి వస్తుండటంతో, వ్యర్థాల తరలింపు పనులు వేగంగా చేపట్టి పూర్తిచేయాలని ఆదేశించారు. బస్తీల్లో పారిశుధ్య సమస్యలు, మట్టి కుప్పల తొలగింపు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్టీ కాలనీ అధ్యక్షుడు యాదగిరి, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

## మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ




సీఐకి వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, మే 28: బాలల హక్కుల పరిరక్షణ వేదిక, ఎంవీ ఫౌండేషన్, తల్లుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 'మద్యం, మాదకద్రవ్యాల'పై అవవాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి హాజరయ్యారు. అనంతరం వారు ర్యాలీగా తుకారం గేట్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని సీఐ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. సీఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మద్యం, మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల కలిగే అనర్థాలను యువతకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు నక్క మధు, లింగాని శ్రీనివాస్, ప్రతినిధులు లక్ష్మినారాయణ, మద్యం, మాదకద్రవ్యాల కమిటీ, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు, యువ రత్నాల టీం సభ్యులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్లను నియమించాలి

బన్సీలాల్‌పేట్, మే 28: ప్రభుత్వ దవాఖానల్లో అడ్మినిస్ట్రేషన్ కోర్స్ పూర్తి చేసిన వారికి అడ్మినిస్ట్రేషన్ మేనేజర్లుగా శాశ్వత ప్రాతిపదికపై ఉద్యోగాలివ్వాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను కలిసి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు హెచ్‌సీయూ ప్రొఫెసర్ జి.ఆచార్య, అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి



లోతుకుంట సిగ్నల్ వద్ద భారీ వృక్షాన్ని తరలిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, ట్రాఫిక్ సీఐ మధుబాబు

బొల్లారం, మే 28: వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని బేగంపేట్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. లోతుకుంట చౌరస్తా వద్ద భారీ వృక్షం కారణంగా వాహనాదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని, ఈ నేపథ్యంలో బుధవారం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో కలిసి వృక్షాన్ని తొలగించి అల్వాల్ ఐటీఐ కళాశాల ప్రాంగణం వద్ద తిరిగి నాటారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ భారీ వృక్షం కారణంగా రాజీవ్ రహదారిలో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని తెలిపారు. ఈ భారీ వృక్షం తొలగించడంతో ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులతో పాటు వాహనదారులకు ట్రాఫిక్ సమస్య సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కమిటీ సభ్యులతో చర్చించి పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ రోటరీ వాల్ పరిమాణాన్ని తగ్గించి, తిరిగి కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మధుబాబు, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుర్లపాటికి రంగస్థల పురస్కారం

ముషీరాబాద్, మే 28: కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ప్రఖ్యాత రంగస్థల నటుడు తుర్లపాటి రాధా కృష్ణ మూర్తికి ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి పాల్గొని పురస్కారం ప్రదానం చేసి మాట్లాడారు. తుర్లపాటి రాధా కృష్ణ మూర్తికి సత్కార్యం అంటే తెలుగు నాటక రంగానికి సత్కారం అని అభివర్ణించారు. తొంబై ఏళ్ల వయసులోనూ ఆయనకు నాటక రంగ అభివృద్ధి కోసం తపన కనపడుతోందన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి నందు ముక్తేశ్వరరావు, సినీ నటుడు సుబ్బరాయశర్మ, రామ కోటేశ్వర రావు, మల్లాది రాధాకృష్ణ భాస్కర్, రమణ, కిన్నెర రఘురాం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




తుర్లపాటి రాధా కృష్ణ మూర్తిని సత్కరించిన డాక్టర్ కేవీ రమణాచారి

## మెరుగైన వైద్యసేవలు అందజేస్తాం

### డాక్టర్ మిట్టపల్లి సృజల



ఇంద్రానగర్‌కాలనీ బస్తీ దవాఖానలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి డాక్టర్ మిట్టపల్లి సృజల

సికింద్రాబాద్, మే 28: ఇంద్రానగర్ కాలనీ బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ మిట్టపల్లి సృజల బాధ్యతలు స్వీకరించారు. జంగంమెట్, వట్టిపల్లి బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన సృజల నగరంలోని సికింద్రాబాద్ ఇంద్రనగర్‌కాలనీకి బదిలీ అయ్యారు. ఇంద్రనగర్ కాలనీ బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్‌గా సృజల మంగళవారం బాధ్యతలు చేపట్టారు. బస్తీ దవాఖానలో రోగులకు మెరుగైన సేవలు అందిస్తానని ఆమె వెల్లడించారు.

## మట్టికుప్పలు తొలగింపు



ముషీరాబాద్, మే 28: రాంనగర్ డివిజన్లోని వివిధ ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు రావులపాటి మోజస్, జాగృతి హైదరాబాద్ జిల్లా కన్వీనర్ పరకాల మనోజ్‌గౌడ్ పర్యటించి మట్టి కుప్పలు తొలగింపు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశాల మేరకు డివిజన్‌లోని శాస్త్రినగర్, జెమినీకాలనీ తదితర ప్రాంతాల్లో మట్టికుప్పలను తొలగించేలా చర్యలు చేపట్టారు.

## ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశం

ముషీరాబాద్, మే 28: వరంగల్‌లో ఎమ్మార్పీఎస్ నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభ సన్నాహక సమావేశం బుధవారం ముషీరాబాద్‌లో జరిగింది. ఎమ్మార్పీఎస్ జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ముషీరాబాద్ నియోజవర్గ ఇన్‌చార్జ్ గజ్జెల రాజశేఖర్ మాదిగ కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న గండి కృష్ణ మాదిగ మాట్లాడుతూ 31 తేదీన వరంగల్‌లో జరగబోయే జాతీయ సమావేశాన్ని నియోజవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రోషన్ వినాయక రావు, శ్రీకాంత్, చిలక ఎల్లయ్య, నర్సింగ్‌రావు, ఎల్లయ్య, దశరథ్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S. No. 80 OF 2024

BETWEEN:
U. Srinu & Others ...Petitioners/Plaintiffs No. 1 to 21
And
Sri. Baddam Buchi Reddy & Others ...Respondents/Defendants No. 1 to 12

To
9. Sri DS Chandra Mohan Reddy, S/o. Late Sri DSP Reddy, Age: 69 years, Occ: Business, Resident of H.No. 1-1-380/11, Ashoknagar, Hyderabad.

NOTICE

Please take notice that, the above Petitioners/Plaintiffs have filed above petition to grant temporary injunction from alienating the petition schedule property against you and others, the said case stands posted to 22-06-2025 for your appearance. Therefore, you are hereby directed to appear before Honble Court on 22-06-2025 at 10:30 am either in person or through an advocate, failing which the matter will be decided ex-party.

(By the order of the court)
**Sd/- P. DAMODAR REDDY, Advocate**
# H.No. 7-1-29, Flat No. BG-4, United Avenue North End, Leela Nagar, Ameerpet, Hyderabad, Telangana-500016, **Ph: 9704638568.**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
I.A. No. 327 OF 2024
IN
O.S. No. 80 OF 2024

BETWEEN:
U. Srinu & Others ...Petitioners/Plaintiffs No. 1 to 21
And
Sri. Baddam Buchi Reddy & Others ...Respondents/Defendants No. 1 to 12

To
9. Sri D S Chandra Mohan Reddy, S/o. Late Sri DSP Reddy, Age: 69 years, Occ: Business, Resident of H. No. 1-1-380/11, Ashoknagar, Hyderabad.

NOTICE

Please take notice that, the above Petitioners/Plaintiffs have filed above petition to grant temporary injunction from alienating the petition schedule property against you and others, the said case stands posted to 22-06-2025 for your appearance. Therefore, you are hereby directed to appear before the above Hon'ble Court on 22-06-2025 at 10:30 am either in person or through an advocate, failing which the matter will be decided ex-party.

(By the order of the court)
**Sd/- P. DAMODAR REDDY, Advocate**
# H.No. 7-1-29, Flat No. BG-4, United Avenue North End, Leela Nagar, Ameerpet, Hyderabad, Telangana-500016, **Ph: 9704638568.**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
I.A.No. 333 OF 2024
IN
O.S.No. 80 OF 2024

BETWEEN:
U. Srinu & Others ...Petitioners/Plaintiffs No. 1 to 21
And
Sri. Baddam Buchi Reddy & Others ...Respondents/Defendants No. 1 to 12

To
9. Sri DS Chandra Mohan Reddy, S/o. Late Sri DSP Reddy, Age: 69 years, Occ: Business, Resident of H.No. 1-1-380/11, Ashoknagar, Hyderabad.

NOTICE

Please take notice that, the above Petitioners/Plaintiffs have filed above petition to grant temporary injunction from alienating the petition schedule property against you and others, the said case stands posted to 22-06-2025 for your appearance. Therefore, you are hereby directed to appear before the above Hon'ble Court on 22-06-2025 at 10:30 am either in person or through an advocate, failing which the matter will be decided ex-party.

(By the order of the court)
**Sd/- P. DAMODAR REDDY, Advocate**
# H.No. 7-1-29, Flat No. BG-4, United Avenue North End, Leela Nagar, Ameerpet, Hyderabad, Telangana-500016, **Ph: 9704638568.**


## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం నాయకులు

సికింద్రాబాద్, మే 28: ఆపదలో ఉన్న వారిని ఆదుకొని వారికి తగిన సహాయం అందించాలని సికింద్రాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చేపూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మున్నూరు కాపు బిడ్డ బి.సంతోష్‌కుమార్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న చేపూరి వెంకటేశ్వరరావు, పట్నం సంగీత, మురళీకృష్ణ కుటుంబానికి నిత్యావసర వస్తువులతో పాటు కొంత ఆర్థిక సహాయం చేశారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావుతో చర్చించి సంఘం తరపున సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చోక నారాయణ, బల్లురి శంకర్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన ఉంటే ప్రాణం కాపాడొచ్చు

బన్సీలాల్‌పేట్, మే 28: సీపీఆర్ గురించి అవగాహన ఉంటే, గుండెపోటుకు గురైన సమయంలో ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని గాంధీ ఆలుమ్ని అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ పి.మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ మెడికల్ కళాశాల ఆలుమ్ని అసోసియేషన్ ద్వారా బుధవారం వివిధ స్వచ్ఛంద సంస్థల సిబ్బందికి సీపీఆర్ విధానం ఎలా ఉపయోగించాలి అనే అంశంపై ఉచిత శిక్షణ అందజేశారు. అనంతరం ఆలుమ్ని అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రోహిత్‌రెడ్డి, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్.నరసింహమూర్తి, రెయిన్‌బో ఫౌండేషన్ జాతీయ డైరెక్టర్ ఎం.శ్రీలత, సిటీ డెస్క్ మేనేజర్ వి.క్రాంతికిరణ్ హాజరైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు బి.నర్సింగ్‌రావు, ఎం.శ్రీనివాస్, ఆశ్రిత సంస్థ కోఆర్డినేటర్ పర్వతాలు, భవిత ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ కబీర్ పాల్గొన్నారు.

## ఎంప్లాయీస్ సంఘ్ ప్యానల్ ఘనవిజయం

అడ్డగుట్ట, మే 28: సౌత్ లాలాగూడలోని రైల్వే సీనియర్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల్లో ఎంప్లాయీస్ సంఘ్ ప్యానల్ విజయం సాధించింది. ఈ మేరకు బుధవారం లాలాగూడలోని వర్క్‌షాప్‌లో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్యానల్, మజ్దూర్ ప్యానల్, ఇండిపెండెంట్ ప్యానల్స్ మధ్య జరిగిన పోటీలో సంఘ్ ప్యానల్ ఐదు పదవులను దక్కించుకుంది. కోశాధికారిగా రాజేశ్వర్‌తో పాటు నలుగురు వర్కింగ్ కమిటీ సభ్యులుగా నాగరాజు, సంతోష్ కుమార్, కేశవరం లక్ష్మణ్, దేవిప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ గత కమిటీల ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్ చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఎన్నికైన కమిటీ ఆధ్వర్యంలో సౌత్ లాలాగూడ సీనియర్ ఇనిస్టిట్యూట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. తమపై నమ్మకంతో ఓటు వేసిన రైల్వే కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ్ నాయకులు ఎంజీ అరుణ్‌కుమార్, ఆదం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ ముగింపు

మారేడ్‌పల్లి, మే 28: మోండా డివిజన్ ఆదయ్యనగర్ గవర్నమెంట్ ప్రైమరీ పాఠశాలలో నైటింగేల్ హోమ్ ఫర్ బాయ్స్ బైబిల్ హౌస్ రెయిన్‌బో హోమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిబిరం బుధవారం ముగింపు కార్యక్రమం జరిగింది. నెల నుంచి పిల్లలందరూ ఫ్యామిలీ బెస్ట్ కేర్ ప్రోగ్రాంలో ఉన్న చిన్నారులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్యాన్స్ ప్రదర్శనలు, పాటలతో సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇచ్చారు. కాగా పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బైబిల్ హౌస్ హోమ్ ప్రాజెక్ట్ ఇన్‌చార్జి నమ్రత జైస్వాల్, అంభిక, అంజలి, అమన్ వేదిక జనరల్ సెక్రటరీ ఇందిర, ఫైనాన్స్ కోఆర్డినేటర్ ఉదయరాణి, హోం ఇన్‌చార్జి లక్ష్మి, ఫ్యామిలీ బెస్ట్ కేర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు, కళావతి, హోమ్ సిబ్బంది శ్రీశైలం, హారతి, నవనీత, లత, శ్రీకాంత్, ఫ్యామిలీ బెస్ట్ కేర్ ప్రోగాం పేరెంట్స్ పాల్గొన్నారు.

## హుస్సేన్‌సాగర్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



మహిళ మృతదేహం

బేగంపేట్, మే 28: హుస్సేన్‌సాగర్‌లో ఓ గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని బుధవారం సెక్రటేరియట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ హనుమంతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద సాగర్ నీటిపై ఓ మహిళ మృతదేహం తేలి ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ మహిళ మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. మృతురాలు సుమారు 45 ఏండ్ల వయస్సు ఉంటుందని, నీలి ఆకు పచ్చ రంగు చుడిదార్, ఆకుపచ్చ రంగు ప్యాంటు ధరించి ఉన్నారని తెలిపారు. మృతురాలికి సంబంధించిన బంధుమిత్రులు నెక్లెస్ రోడ్డులోని సెక్రటేరియట్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్‌ఐ హనుమంతు తెలిపారు.

## సేవా గుణాన్ని అలవర్చుకోవాలి



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మణ్, రవీందర్ తదితరులు

చిక్కడపల్లి, మే 28: ప్రతిఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్ అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కార్మిక కమిషనర్ కార్యాలయం సమీపంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలుగా ప్రొద్దుటూరు శివరావు, కేవీవీ ప్రసాద్‌రావు, సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేష్, కోశాధికారి రవీందర్, బాలచందర్, శ్రీనివాస్, గంప భిక్షపతి, సురేందర్‌గుప్తా, రామ్మూర్తి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి



కంటోన్మెంట్ జర్నలిస్టులతో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు

బొల్లారం, మే 28: తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభను విజయవంతం చేయాలని టీజేఎఫ్ ప్రధాన కార్యదర్శి మారుతిసాగర్ తెలిపారు. బుధవారం తిరుమలగిరిలోని జయలక్ష్మి గార్డెన్లో జరిగిన సమావేశంలో రజతోత్సవ సభ పోస్టర్‌ను కంటోన్మెంట్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సంబురాలు ఈ నెల 31న జలవిహార్‌లో నిర్వహిస్తున్నట్లు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన ప్రథమ జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ పోరాటాలు త్యాగాలు, ఉద్యమాల నేపథ్యంలో రజతోత్సవ సభ జరగనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం సిద్ధించిన అనంతరం యూనియన్ తరపున జర్నలిస్టుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీజేఎఫ్ రాష్ట్ర నాయకులు కార్యనిర్వహణ కార్యదర్శి నవీన్, కోశాధికారి యోగానంద్, టెంజు కార్యదర్శి రమణ, ఐజేయూ కార్యవర్గ సభ్యుడు భాస్కర్, కంటోన్మెంట్ సీనియర్ జర్నలిస్టులు మూర్తి రవికుమార్, రాములు, శ్రీకాంత్‌ముదిరాజ్, సతీష్, తాడూరి శ్రీకాంత్ కుమార్, అశోక్, వెంకట్, మురళి, రాజయ్య, సుధీర్, రమేష్, వంశీ, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రమాదాల నివారణ అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న టీటీఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్, తదితరులు

బేగంపేట్ మే 28: రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ శిక్షణ కేంద్రం (టీటీఐ) సెంటర్ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ అన్నారు. బుధవారం బేగంపేట్‌లో ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో టాటా ప్రాజెక్ట్ లిమిటెడ్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. త్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం లాంటివి చేయకూడదని సూచించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరిత్యా నేరమని అన్నారు. నిబంధనలు పాటించని వారికి చలానాలు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మి

చిక్కడపల్లి, మే 28: చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపించాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. సమితి 8వ వార్షికోత్సవ సభ బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 ఏండ్లు గడుస్తున్నా తమ బతుకు చిత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 18 రాష్ట్రాల్లో, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో చాకలి వారు ఎస్సీ జాబితాలో ఉన్నారని, అదేవిధంగా తెలంగాణలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ జాబితాలో చేర్చడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ అక్కినపల్లి పున్నయ్య, వేదిక ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, వేదిక నాయకులు నీలం వెంకన్న, ఉపాధ్యక్షులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


PUBLIC NOTICE

Now the general public are hereby informed that my client **Thatikonda Prasad,** S/o Gangadhar, aged about 37 years, Occ.: Business, R/o H.No. 6-5, Yousufnagar Village, Korutla Mandal, Jagithyal District, Telangana State-505330, filed criminal and civil cases against **M/s HETERO PEST SOLUTIONS** (partnership firm), situated at Shop No. 1 & 2, TSHB, OU Road, Vignanpuri Colony, Vidyanagar, Hyderabad, Telangana State-500044, and it is came to his knowledge that Sangapu Gnaneshwar, S/o Narayanaswamy, H.No.2-2-1107/57, Tilaknagar, New Nallakunta, Hyderabad-500044, prepared to sell the above said M/s Hetero Pest Solutions which is facing partnership disputes. As such, my client raising objection against any agreement of sale or sale in respect of the said partnership firm, if anyone, enters into sale transaction in respect of the said partnership firm, my client will take legal action against such person or persons who enters into sale transaction in respect of the said **M/s HETERO PEST SOLUTIONS** partnership firm with the above said Sangapu Gnaneshwar.

Issued by,
**Sd/- M/s KONDAS LAW CHAMBER**
Konda Srinivas & Co, Off.: 3-3-222, LB Nagar, Hyderabad, Telangana-74,
**M: 9030923923.**
Dt.: 27/5/2025, LB Nagar.

Land Line No. 040-27560858

**THE CO-OPERATIVE HOUSING SOCIETY (NALLAKUNTA) LTD.**
**(Regd. No. 21027)**
**H.No. 2-2-1137/3/A/3/1, New Nallakunta, Hyderabad-500 044.**
Date: 14-05-2025

NOTICE

To
The Respected Members,
The 76th General Body Meeting of The Co-Operative Housing Society (Nallakunta) Ltd. will be held on **01-06-2025 (SUNDAY) at 11.30 a.m.** in our Society Premises under the Presidentship of **Sri ST Narasimha Chary,** President of the Society. The Members are make it convenient to attend the Meeting without fail. Lunch follows.

**J.GOPAL RAO, Secretary.**

**Note:** Proxies are not allowed. Members who fail to attend 2 GB Meetings continuously liable for disqualified.

PUBLIC NOTICE
TO WHOMSOEVER CONCERNED
(Property situated at Jaya Mansion Apartments, Gunrock Enclave Co-op. Housing Society, SCB, Secunderabad)

Notice is hereby given that my client intends to purchase immovable property comprising of the Flat No. F-1 in First Floor, Jaya Mansion Apartments on Plot No. 205 in survey No. 157/8 with built up area of 1,700 Sq. feet including common areas along with undivided share of land admeasuring 75 Sq. Yards or 62.7 Sq. Mtrs. out of the total plot area of 520 Sq. Yds. or 434.76 Sq. Mtrs. together with car parking area in basement parking area and situated at Gunrock Enclave Co-op. Housing Society, Phase-II, Road No. 12, Thokatta village, Tirumalagiri Mandal, Secunderabad Cantonment, Secunderabad-500009 and in Hyderabad District (Telangana State) from (1) Sri Harjeet Sing son of late Sri Sunder Singh and (2) Mrs Gurjinder Kaur wife of Sri Harjeet Singh, Secunderabad-500009 (TG) and paid part of the sale consideration to them i.e., the above said vendors / the owners.

That my client proposes to pay the remaining amount towards agreed sale consideration to the above said vendors / owners of the property and would obtain conveyance by way of registered sale deed of the above said property from them soon.

That anybody including any person, individual, Body, Bank, financial institution, Authority, whether statutory or otherwise who claims or have got any manner of right, title, claim, or interest, third party agreement, dispute in any manner over the above said property shall furnish the details of the same in writing together with all the relevant documentary proof within (07) days to me / the undersigned from the date of publication of this Notice. Else, it shall be presumed that nobody else has got any manner of right, title, claim, or interest, third party agreement, dispute in any manner over the above said property and that my client would proceed further in obtaining registered sale deed of the above said property from the above said vendors /owners; that any claim, interest, right etc., over the above said property, if made beyond the (07) days period mentioned above, shall be deemed and presumed to have been waived or relinquished and not valid, proper or binding on my client in any manner, as the case may be and consequently not enforceable either against the above said property or my client in any manner under the Law.

**Sd/- MALOJI RAO GHODKAR, Advocate**
Office: Plot No. 58, Radha Swami Enclave, Sikh Road, Secunderabad-500009.
Secunderabad, Dated 25.05.2025.